# సలహాలు

ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాలలో సత్వరంగా అభివృద్ధి చెందడానికి కొందరు ప్రముఖులు చేయవలసిన కొన్ని సహాయాలు.

ఎన్టీఆర్ : ప్రభుత్వ హెలికాప్టర్ యాత్రలో హిమాలయా పర్వతాలు చేరుకోవాలి. అక్కడ నుంచి మంచు పర్వతాల మీద ప్రయాణంచేసి మరి కొన్నాళ్లుగా, ప్రమాదకరంగా ఉన్న ఓ పర్వత శిఖరాగ్రం తాళ్ళవంతెన



ద్వారా చేరుకుని దానిమీద ఆశ్రమం నిర్మించాలి. ఆశ్రమంలో అన్ని సౌకర్యాలూ ఏర్పాటుచేసుకోవాలి. ఆ తరువాత ఆ తాళ్ళవంతెన ద్వారా ఆశ్రమంలో ప్రవేశించి ఆ తాళ్ళవంతెనను కత్తితో తెంపిపారేయాలి.

వెంగళ్రావ్: ముందు ఖమ్మం వెళ్ళాలి. బంధుమిత్రులను, పార్టీ కార్యకర్తలను, ఎన్నికల్లో తన విజయానికి సహాయం



చేసిన రెండు కమ్యూనిస్ట్ గ్రూపు వాళ్ళనూ కలుసుకుని ధన్యవాదాలు తెలియజేయాలి. ఆ తరువాత 55 ఏళ్ళ రిటైర్‌మెంట్ స్కీమ్ క్రింద రిటైరయిపోవాలి.

సెక్స్‌లేక పుత్తరచనలు ప్రచురించే వార/మాసపత్రికలు ఆయా పత్రికల సంపాదకులు ఆ లాంటి రచనలు చేసే రచయిత/త్రులతో కలిసి ఆల్ ఇండియా టూర్ బయల్దేరాలి.

ఆ రోజు తిరుపతి వెళ్ళి దేవుడి దర్శనం చేసుకోవాలి తిరుపతి ఘాట్ రోడ్ మీదనుంచి కిందకు దిగేటప్పుడు తాము సృష్టిస్తోన్న సాహిత్య విలువల గురించి పొగడాలి. ఆ తరువాత ఆ బస్‌ను ఓ పెద్ద అగాధంలో డ్రైవ్ చేయాలి.

హైదరాబాద్ టి.వి.

హైదరాబాద్ కేంద్రం వారందరూ కలసి పదేళ్ళకు సరిపడేటన్ని టి.వి కార్యక్రమాల్లో ఓ నెలలో రికార్డుచేయించాలి. ఆ కాసెట్స్ అన్నిలారీలో స్వయంగా వేసుకునిబయల్దేరాలి.

టాంక్‌బండ్ మీద లారీ ఆపాలి – వినాయక నిమజ్జనానికి ఉపయోగించే క్రేన్‌ని ఆ లారీకి తగిలించాలి. తరువాత నిమజ్జనం చేయాలి.

వసంత నాగేశ్వర్రావు : పోలీసులకు ఇంకా బోలెడు అధికారాలు ఇవ్వాలి. ముఖ్యంగా అర్థరాత్రి విజయవాడ వీధుల్లో ఎవరు కనబడినా కాల్చేయమని కొత్త అధికారం



ఆదేశం ఇవ్వాలి. ఆ తరువాత తనే అర్థరాత్రి విజయవాడలోని ముఖ్యమయిన వీధిలో తిరగాలి.

సెక్స్, ఫైట్స్‌తో సినిమా వ్యాపారం చేసే నిర్మాతను, దర్శకులు సెక్సు తారలనందరినీ బుక్ చేసుకుని కంబైన్డుగా ఓ చిత్రం ప్లాన్ చేయాలి. అలాంటి సినిమాలకు అలవాటుపడ్డ హీరోలనూ, హీరోయిన్లనూ, టెక్నిషియన్లనూ బూతులురాసే రచయితలనూ, డిస్ట్రిబ్యూటర్లనూ తీసుకుని ఓ పెద్ద ఓడలో అండమాన్ ద్వీపానికి అవుట్‌డోర్ షూటింగ్‌కి బయల్దేరాలి. షిప్‌లో సెక్స్, ఫైట్స్ ఏమి లేకుండానే వందరోజులు, రెండొందల రోజులు ఆడిన సినిమాలు- వరుసగా చూడాలి. ఆ తరువాత షిప్‌లో అంతకు ముందే అమర్చిన డైనమైట్, పేల్చివేయాలి.

దిన పత్రికలు

ప్రజల గురించీ, ప్రజల సమస్యల గురించీ పట్టించుకోకుండా, ప్రభుత్వానికి, లేదా ఏదొక పార్టీకి "ఖాతా" ఊదే పత్రికల యజమానులందరూ ఢిల్లీవెళ్ళాలి. అక్కడ చెత్తకుండీల్లోనూ సందుల్లోనూ ట్రాన్సిస్టర్ లేమయినా దొరికే వరకూ వెతకాలి. దొరికాక ఆ ట్రాన్సిష్టర్స్ ఆన్ చేయాలి.

—యర్రంశెట్టి శాయి